అర్చన

డా॥ గుమ్మనూరు రమేష్ బాబు

సర్వ మంగళ మాంగళ్యే
శివే సర్వార్థ సాధికే
శరణ్యే త్ర్యంబికే గౌరి
నారాయణి నమోస్తు తే-

ఆ తరువాత గొంతు పెగలలేదు. పరబ్రహ్మ శాస్త్రికి! గాఢ్గదికమై గుండెలో తుళ్ళించి అనంతమైన దుఃఖం ఎగదన్నుకొచ్చింది.

వేదాలు నేర్చిన వాడు. భగవద్గీతను ఆమూలాగ్రమూ ఆపోసన పట్టిన వాడు పరబ్రహ్మశాస్త్రి! అయినా కంటతడి, గుండెదడ ఇంకా అతణ్ణి వదలిపెట్టడం లేదు.

అతడు సంసారే కాని సంసార యోగి కాడు! ఇంకా ఆదశకు ఎదగలేదు.

ఎదగాలని ఎదతో పుల నిండా ఉన్నప్పటికీ!

అమ్మవారి గుడిలో పూజారి అతడు! ధర్మకర్తల దయాదాక్షిణ్యం మీద బ్రతికే అతనికి నెలజీతం రెండొందలు మాత్రమే! భక్తాదులు సమర్పించే కానుకలు పరిగ్రహించవచ్చు కాని, వాటి విలువ ఏ నెలలోనూ వందకి మించలేదు.

అరటిపళ్ళు తిని పొద్దు గడిపిన రాత్రులున్నాయి. కొబ్బరిముక్కలు తిని కడుపు నింపుకొన్న రోజులున్నాయి. శంకుతీర్థం తాగి, పారణ చేసిన సందర్భాలున్నాయి. ఉట్టి కడుపుతో గుడిచుట్టూ ప్రదక్షిణలు చేసి కళ్ళు మూసుకొని పడుకొన్న దినాలెన్నో ఉన్నాయి.

ఎప్పుడూ పెదవి విప్పలేదు. ఏనాడూ చేయిచాచలేదు.

తలలోని నాలుక భార్య విశాలాక్షి. ఏనాడూ భర్తకి ఎదురు చెప్పలేదు.

'ఇలాకాదు అలా' అన్న పాపానికి పోలేదు. సంసారమంతా గుట్టుగా సాగుతోందంటే ఆ దొడ్డయిల్లాలి చలువే!

ఇద్దరు బిడ్డలు. పెద్దవాడు నరసింహశాస్త్రి. చిన్నది గాయత్రీదేవి.

శాస్త్రి చిన్నతనంలో తండ్రి హయాములో ఏ వెలితీ లేకుండా పెరిగాడు. తండ్రి పోయాక జీవితపు విలువలు తెలుస్తూ వచ్చాయి. వేదవిద్య తండ్రికి

అయిశ్వర్యాన్ని కలిగిస్తే తనకు కడుపు కూడా నింపలేక పోతోందని శాస్త్రి గ్రహించాడు అందుకే మనస్సాక్షికి విరుద్ధంగా కొడుకుని బి కామ్ చదివించాడు ఎంత కష్టపడ్డాడో ఆ పరమేశ్వరికి తెలుసు' అరుపదులు నిండిన తననూ, విశాలాక్షిని, గాయత్రిని కొడుకు ఆదరిస్తాడని ఎన్నో కలలు కన్నాడు శాస్త్రి!

కానీ జరిగిందేమిటి?

బి కామ్ యూనివర్సిటీ ఫస్టు గోల్డ్ మెడల్ కూడా ఉంది కాని నరసింహానికి ఉద్యోగం రాలేదు చిన్న చిన్న ఉద్యోగాలు నరసింహానికి నచ్చలేదు ఈ వ్యవస్థతో పోటీ పడలేక పోయాడు అలాగని రాజీ కూడా పడలేదు తన కంటె తక్కువ మార్కులొచ్చిన ఒకడికి ఆపీసరు పోస్టు రావడం, తన ప్రతిబా తన తెలివి తేటలూ ఎందుకూ పనికి రాకపోవడం నరసింహాన్ని చికాకు పరిచాయి రిజర్వేషన్ పద్ధతివల్ల నరసింహానికి అన్యాయం జరిగింది అతని పసి హృదయం దానికి తట్టుకో లేక పోయింది

అతడు చదివిన చదువు అతనికి గుండెధైర్యాన్ని ఇవ్వలేక పోయింది బ్రతుకు తెరువు ఏదో ఒకటి చూచుకొని జీవితాన్ని నెట్టుకొని వచ్చి విజయ శిఖరాన్ని అదిరోహించాలని అతడు అనుకోలేక పోయాడు

గ్రుక్కెడు విషానికి నిండు నూరేళ్లని బలి చేసాడు

పరబ్రహ్మ శాస్త్రి శిలాసదృశుడై పోయాడు విశాలాక్షి మ్రాన్పడి పోయింది పెళ్లీడు కొచ్చిన గాయత్రి మూగదై పోయింది

నాన్నా! ఈ వ్యవస్థలో నీతికి నిజాయితీకి తావులేదు ప్రతిబ అక్కరలేదు తెలివి తేటలతో పనిలేదు కేవలం డబ్బు! లేదా కులం! మన దగ్గర డబ్బులేదు డబ్బు ఉన్న కులం కూడా కాదు మనది గుళ్లో పూజారి కొడుకుని నేను! నన్నెవరు పట్టించుకొంటారు? కనీసం ఉనికిని కూడా గుర్తించరు!

"అమ్మా! మనం కులం తక్కువ వాళ్లమై ఉన్నా బాగుండేది ప్రభుత్వం వారికి కల్పించే రాయితీలు మనకూ కల్పించి ఉండేది అసలు ఈ కులాలూ గోత్రాలూ ఎవరిక్కావాలమ్మా! కాలుతున్న కడుపుకి కావలసింది గుప్పెడు మెతుకులు కాని, బంగారు పతకాలు కావు! డిగ్రీ సర్టిఫికెట్లు కావు! నోట్ల కట్టలు కావు! నాకు ఆకలి! ఎవరు పెడతారు అన్నం? అమ్మా! అందుకే అన్నపూర్ణేశ్వరి దగ్గరికి వెళుతున్నానమ్మా! వెళ్లి పోతున్నా! మళ్లీ ఇలాంటి వ్యవస్థలో పుట్టనమ్మా! పుట్టను!!

చెల్లీ! గాయత్రీ! ఈ వ్యవస్థలో ఎలా బ్రతుకు తావు తల్లీ? అమ్మా, నాన్నా నీకు పెళ్లి చేస్తారనే నమ్మకం నాకు లేదు ఆ పని చేయవలసిన నేను

అమ్మా! నీకు అన్యాయం చేసాను నా కడుపే నింపుకోలేను తల్లీ! ఇక నిన్నెలా సాగనంపనమ్మా అత్త వారింటికి! ఈ పాపిష్టి అన్నయ్య నీకు లేనే లేడనుకో అమ్మా!

నరసింహం చనిపోయే ముందు మాట్లాడిన మాటలన్నీ గుర్తు కొచ్చాయి పరబ్రహ్మ శాస్త్రికి' కళ్లు తటాకా లయ్యాయి! హృదయంలో బడబాగ్ని నిండుకొన్న మమకార సాగరం ఉప్పొంగింది!

'మీకు తల కొరివి పెట్టవలసిన వాడిని బ్రతికుండగనే మీకు గుండెల్లో చిచ్చుపెడు తున్నాను నాన్నా! నన్ను క్షమించు అమ్మా! ఈ నిర్భాగ్యుని మరిచిపో! ఇదిగో! నా గోల్డ్ మెడల్ అమ్మగా వచ్చిన రెండు వందల రూపాయలు కనీసం నా అంత్యక్రియలకి కూడా సరిపోవు చెల్లీ.'

ఆ తరువాత నరసింహం మాట్లాడలేక పోయాడు గురక ప్రారంభ మయింది సంధి కాలం దాటింది జీవుడు దేహాన్ని వదలి పెట్టాడు

అంతా గొల్లు మన్నారు నరసింహం కాయం ప్రశాంతంగా చీకూ చింతా లేకుండా ఈ వ్యవస్థతో సంబంధం లేకుండా మనుషులతో పని లేకుండా దూరంగా ఉంది! కాలం గడిచి పోతోంది గాయం మాని పోవాలి అది సృష్టి ధర్మం!

సజల నేత్రాలతో పరబ్రహ్మ శాస్త్రి దేవిని చూచాడు



నిశ్చలంగా నిర్మలంగా ముగ్ధమోహనంగా ఉంది!

ఎదుర్గుగా ఉన్న నది వైపు చూచాడు శాస్త్రి

ఎప్పటిలా పరవళ్లు త్రొక్కుతూ కెరింతలు కొడుతోంది!

. తల్లీ! భువనైక మాతా! సర్వజ్ఞనేశ్వరి! లోకరక్షాకరి! త్రికరణ శుద్ధిగా నిన్నే నమ్ముకొని మనసావాచా కర్మణా నీ జపమే చేస్తున్నానే! నా కెందుకు తల్లీ! ఇట్టి దుర్దశను కలిగించావు చెట్టంత కొడుకు పోయాడు అయినా బ్రతుకు తున్నాను కూతురికి కల్యాణం జరిపించ గలనా? జరిపించ లేను చిల్లి గవ్వలేని నిర్భాగ్యుణ్ని ఎందుకు తల్లీ ఈ బ్రతుకు? ఇక బ్రతక లేను. అసమర్థుడిగా భార్య ముంధూ బిడ్డ ముందూ నిలబడే కన్నా చావడమే మేలు ఎవరు నన్ను ఆదుకొన్నా ఆదుకోక పోయినా తల్లీ! నీవాదు కొంటావని, నన్ను కాపాడుతావని ఆశిస్తూ వచ్చాను మూర్ఖుడిని! నీవు మాత్రం నా వంటి పేదవాని మొర ఆలకిస్తావా? ఆలకించవు! అసలు నేను నీ కేమిస్తానని నన్ను ఆదుకొంటావు నా భార్య ఒత్తులు చేసి చేసి అలిసి పోతుంది కాని వాటినెవరూ కొనరు- కొన్నా పైసలే కానీ రూపాయలు రావు తల్లీ? నా బిడ్డ విస్తళ్లు కుట్టి కుట్టి సొమ్మసిల్లి పోతుంది వెండి కంచాలలో భోంచేసే వారిక విస్తళ్లతో పనేమిటి? ఏ రోజూ రెండ్రుపాయలు కళ్ల చూడలేదు ఇక నేను తెల్లవారి జామున మూడు నించి రాత్రి పది దాటేవరకు నీ దగ్గరే పడి ఉంటాను కాని ఏది? ఏ ఒక్క రోజైనా పదంటే పది రూపాయలు అందుకో గలిగానా? లేదే! ఇక నేను అమ్మాయి పెళ్లి చేస్తానా? చేయలేను అదీ కలలోని మాట! అయోగ్యపు బ్రతుకు కన్నా అర్థాంతరపు చావే మిన్న నా కొడుకు ఆ పనే చేసాడు నేనూ అంతే!"—

పరబ్రహ్మ శాస్త్రి స్థిరనిశ్చయంతో గుడి బయటికి వచ్చాడు అక్కడ ధ్వజస్తంభం దగ్గర పాతికేళ్ల యువకుడు నిలబడి ఉన్నాడు మిట్ట మధ్యాహ్నం తీవ్రమైన ఎండలో చెమటలు క్రక్కుకొంటూ నిలబడ్డ ఆ యువకుని వంక విస్మయంగా చూచాడు శాస్త్రి!

ఆ యువకుడు గబగబా శాస్త్రి దగ్గరికి వచ్చి పాదాలకు మోకరిల్లాడు తెల్లటి కవరును శా పాదాల ముందు ఉంచి—

స్వామి! ఇందులో ఉత్తరం ఉంది అది చదు నేనెవరో ఎందు కొచ్చానో తెలుస్తుంది నేను మళ్లీ రేపు ఉదయం నాలుగు గంటలకి ఈ ధ్వజస్తంభం దగ్గరికి వస్తాను మీరు వేద మంత్రాలు చదువుతూ జేగంటను వినిపిస్తారు తరువాత అమ్మవారికి హారతిచ్చి ఆ హారతిని తీసుకొని మీరు వెలుపలికి వస్తే నా అభీష్టం నెరవేరినట్లే! ఒకవేళ నెరవేరక పోతే నేనేమి బాదపడను నా గమ్యం నాది ఫస్తాను —

ఆ యువకుడు వడివడిగా వెళ్లి పోయాడు ఊరి పొలిమేర దాటి! పరబ్రహ్మ శాస్త్రికి ఒక్క క్షణం ఏమి అర్థం కాలేదు కలా? నిజమా? అన్న భ్రాంతిలో పడి పోయాడు కవరు అందుకొని గర్భగుడిలోకి

ప్రవేశించాడు లోపలి ఉత్తరాన్ని తీసి చదవసాగాడు దేవి చిద్విలాసంగా వింటోంది

పూజనీయులు పరబ్రహ్మ శాస్త్రిగారికి నమస్కారాలు!

సాహసం చేసి ఈ ఉత్తరాన్ని రాస్తున్నందుకు మన్నించాలి

నా పేరు లింగమూర్తి నేను హరిజనుణ్ని నా తండ్రి ఏడు కొండలు మీకు బాగా తెలుసు మా తాత ముత్తాతలందరూ చెప్పులు కుట్టే బ్రతికే వాళ్ళు నా తండ్రి నన్ను బాగా చదివించాడు ఏదో దైవానుగ్రహం వల్ల నేనూ చదువ గలిగాను బి ఏ చేసాను బ్యాంకులో మంచి నౌకరి దొరికింది నెలకి పదిహేను వందల జీతం నా తండ్రిని నా దగ్గరికి తీసుకెళ్ళాను కాని ఆయనకి అప్పటికే త్రాగుడు వల్ల కేన్సర్ బాగా ముదిరి పోయింది అంతిమ గడియల్లో నా కొక సంగతి చెప్పారు నేనివాళ చదువుకొని ఈ దశలో ఉన్నానంటే దానికి కారణం మీరేనని! మీ కొచ్చే కొసింత ఆదాయంలో నే నాకూ సహాయం చేసేవారని నా తండ్రి చెబుతుంటే నాకు కళ్ళల్లో నీళ్ళు తిరిగాయి మనుషులంతా ఒకటేనని మీరు నమ్మడమే కాక అందరూ అలాగే ఉండాలని కోరు కొంటారని కూడా నా తండ్రి చెప్పాడు అందుకే మీకు చేతులెత్తి మొక్కుతున్నాను!

మీ కథంతా తెలిసింది నేను అంటరాని వాణ్ని గుడి లోపలికి కూడా రాకూడదు అందుచేతే రాలేక పోతున్నాను అయినా నాకు మేలు చేసిన మీకు ఏదో ఒక రకంగా మేలు చేయాలను కొంటున్నాను అందుకే ఏమైనా సరేనని అమ్మవారి మీద ఒట్టేసి మరీ చెబుతున్నాను!

మీ కుమార్తె గాయత్రిని మీరు అంగీకరిస్తే పెళ్లి చేసు కొంటాను అది కూడా గాయత్రికి ఇష్టమైతేనే! నా కేమీ అక్కర లేదు అమ్మవారి సన్నిధిలో మీ దంపతుల ఆశీర్వచనాలు చాలు! అమ్మ వారి దగ్గరికి నన్ను రానివ్వక పోయినా పరవా లేదు నేను అమ్మవారిని తలచుకొంటే నా కళ్ళల్లో మెదులు

అస్త్రప్రయోగం

అగాదాల అంచులపై
రాక్షసత్వపు నడలో
పయనిస్తోంది నా దేశం
పవిత్రమైన భారతావని
భ్రష్టుపట్టి పోతోంది
మతం పేరిట మారణహోమాలు
ఆస్తుల పేరిట హత్యాకాండలు
శీలవతుల మానభంగాలు
ఈ కుత్సితాలకు కారకులూ
దేశవిచ్ఛిత్తికి దారితీసే నికృష్టులు–
భరతమాతను అగాదంలోకి
తోసెయ్యాలని ప్రయత్నిస్తున్నారు
ఓ మహిషాసుర మర్దినీ!
దేశం దేశంగా మిగలాలంటే
భరతమాత శోక ఆగాలంటే
ఓసారి నీ అస్త్రాన్ని సంధించు
శిష్టరక్షణకై దుష్టశిక్షణ గావించు!

–మధుశ్రీ

అర్చన

తుంది గాయత్రిని పాణి గ్రహణం చేసేందుకు మీ అనుమతి కావాలి! ఆమె ఇష్టపడితేనే అది కూడా!!

మీరి రాత్రంతా ఆలోచించండి గాయత్రికి కూడా చెప్పండి నిర్ణయం మీదే నేను రేపు మళ్లీ కలుసా ను

మీకు మరో మారు పాదాభివందనం చేస్తూ ఒక చిన్న మనవి విశాలాక్షమ్మ గారికి ఆరోగ్యం సరిగ్గా లేదని తెలిసింది ఆమె చికిత్స నిమిత్తం మూడు వేల రూపాయలను ఈ కవరులో నే ఉంచుతున్నాను మరోలా భావించక ఈ మొత్తాన్ని స్వీకరించి నన్ను మన్నిస్తారని ఆశిస్తూ సెలవు తీసుకొంటున్నాను

లింగమూర్తి

పరబ్రహ్మ శాస్త్రి కళ్ళు మూసుకొన్నాడు కర్తవ్యం బోధపడడం లేదు

ఏకవీరికా! ఏమిటీ అగ్ని పరీక్ష? అనుకొన్నాడు శాస్త్రి

దేవి మాట్లాడినట్లనిపించింది

శాస్త్రీ! నీ ఊహ తెలిసినప్పటి నుంచీ నన్ను కొలుస్తున్నావు కదా! నేనెవరిని? కొండరాజు పుత్రికను కదయ్యా! అంటే ఏమిటి నా కులం? గిరికులం కాదా? నేనూ అంటరాని దాన్నే కదా! మరి నన్నందరూ పూజించడం లేదూ? దేన్ని చూచి? కులాన్ని చూచా? ఆది దేవుడు శ్మశానప్రియుడు అంటరాని వాడు ఆయన నా భర్త కాడా? ఆలోచించు ఏకైక మాతను నేనైనప్పుడు అందరూ నా బిడ్డలే! అందరూ సమానులే! సందేహించకు! గాయత్రిని లింగమూర్తి కిచ్చి కల్యాణం జరిపించు అంతే కాదు లింగమూర్తి ఇచ్చిన డబ్బుతో విశాలాక్షి ఆరోగ్యం బాగు చేయి మరో మాట అంటరాని వారనే ప్రసక్తే లేకుండా అందరికీ ఆలయ ప్రవేశం కల్పించు ఇది నా ఆజ్ఞ

త్రుళ్ళిపడ్డాడు పరబ్రహ్మశాస్త్రి తృప్తిగా కదిలాడు

ఏనాడూ అంతటి సంతోషాన్ని అనుభవించి ఉండలేదు శాస్త్రి

విశాలాక్షికి భర్త ఆనందం చూచి సగం జబ్బు నయమై పోయింది

గాయత్రికి ఎక్కడలేని ఉత్సాహమూ కలిగింది

కడుపు నిండని అన్నం తిన్నా శాస్త్రి త్రేన్పడం ఆశ్చర్యం అనిపించింది ఆయన భార్యకి! భయం కూడా వేసింది

రాత్రి వచ్చింది అనుకోకుండా వర్షం మొదలయింది

పరబ్రహ్మ శాస్త్రి భార్యకు అంతా చెప్పాడు గాయత్రి వింది సమాజం, కట్టుబాట్లు, బ్రాహ్మణీకం, వెలి– ఎన్నో ప్రశ్నలు హోరుమనే గాలిలో కలుస్తున్నాయి. "మీ ఇష్టమే నా ఇష్టం" అంది గాయత్రి! బిడ్డ సుఖమే నాకు ప్రియం అంది విశాలాక్షి. దేవి ఆజ్ఞే నా కర్తవ్యం అనుకొన్నాడు పరబ్రహ్మ శాస్త్రి

వాన వెలిసింది. తూర్పున కాంతిపుంజం ద్యోతక మవుతోంది

దేవి గుడిలో వేద మంత్రాలు వినిపించాయి జేగంటలు మ్రోగాయి హారతి గుడి గడప దాటింది. లింగమూర్తి ఎంతో సంతోషంతో కళ్ళ కద్దు కొన్నాడు శాస్త్రిగారి పాదాలకు నమస్కరించాడు

లోపలికి రా బాబూ!" అన్నాడు శాస్త్రి! లింగమూర్తి సందేహంగా భయంగా గుడిలో కాలు పెట్టాడు దేవిని చూచాక అంతా అభయమే!

న జానే ముద్రాస్తే తదపి
చ న జానే విలపనమ్
పరం జానే మాత స్త్వదను
సరణం క్లేశ హరణమ్

అంటూ దేవి పాదాల ముందు మోకరిల్లాడు పరబ్రహ్మశాస్త్రి! □